# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై జాతీయ జెండా రెపరెపలు
- ఉత్సవాల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

*జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఊరూరా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పతాకాన్ని ఎగురవేయగా, ప్రజాప్రతినిధులు, తాజా మాజీ సర్పంచులు, పార్టీల నాయకులు పాల్గొని వందనం సమర్పించారు.*

బల్దియా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేస్తున్న మేయర్ సునీల్‌రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు, తదితరులు

కార్పొరేషన్, జూన్ 2: జిల్లా కేంద్రంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు మేయర్ సునీల్‌రావు హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఏర్పాటు వల్లే కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలిగిందన్నారు. ఈ పదేళ్ల కాలంలో సుమారు రూ.1400 కోట్ల వ్యయంతో నగరంలో పనులు చేపట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణీహరిశంకర్, కమిషనర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు, నగరపాలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టుచౌరస్తా, జూన్ 2: జిల్లా కోర్టు భవన సముదాయంలో జిల్లా జడ్జి బీ ప్రతిమ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, గవర్నమెంట్ ప్లీడర్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రాంనగర్, జూన్ 2: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, కమిషనరేట్ పరిపాలన కార్యాలయం (సీపీవో) వద్ద అడిషనల్ డీసీపీ (పరిపాలన, శాంతిభద్రతలు) ఏ లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

జిల్లా జైలులో పర్యవేక్షణాధికారి శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. జైలు వైద్యాధికారి కే వేణుగోపాల్, జైలర్స్ పీ శ్రీనివాస్, బీ రమేశ్ డిప్యూటీ జైలర్స్ ఏ శ్రీనివాస్ రెడ్డి, ఎల్ రమేశ్, ఎన్ సంగీత, గార్డింగ్, మినిస్టీరియల్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జెండాను ఎగురవేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మజ్జిగ పంపిణీ చేశారు. నాయకులు ఎండీ తాజ్, కర్ర సత్యప్రసన్న రెడ్డి, చెర్ల పద్మ, పులి ఆంజనేయులు గౌడ్, రహమత్ హుస్సేన్, బానోతు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, ముస్తాక్ అహ్మద్, ఎస్ ఏ మోసిన్, మాచర్ల ప్రసాద్, ఆకారపు భాస్కర్‌రెడ్డి, మల్లికార్జున రాజేందర్, గంట కళ్యాణి శ్రీనివాస్, భూమాగౌడ్, బొబ్బిలి విక్టర్, వెన్న రాజమల్లయ్య, కల్వల రామచందర్, ముల్కల ప్రవీణ్, కొత్తకొండ శంకర్, కర్ర రాజశేఖర్, మామిడి అనిల్ కుమార్, కాడి శంకర్, జిడి రమేశ్, దీకొండ శేఖర్, పడిశెట్టి భూమయ్య పాల్గొన్నారు.

జెండాకు వందనం చేస్తున్న సీపీ అభిషేక్ మొహంతి

విద్యానగర్, జూన్ 2: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, ట్రెజరర్ పోరెడ్డి శ్రీహరి రెడ్డి, ఈసీ మెంబర్లు కోల అన్నారెడ్డి, ఓంకార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎంఎల్ ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

నగరంలోని అమరవీరుల స్తూపం వద్ద టీయూడబ్ల్యూజే (హెచ్-143) ఆధ్వర్యంలో జర్నలిస్టులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో సూపరింటెండెంట్ గుండా వీరారెడ్డి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో డాక్టర్లు నవీన, గంగాధర్, మహేందర్, ఏడీ షమీమ్, ఆఫీస్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

కలెక్టరేట్, జూన్ 2: నగరంలోని సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్, విశ్రాంత వ్యవసాయాధికారుల సంఘం కార్యాలయం కృషి భవన్‌లో ఆయా సంఘాల అధ్యక్షుడు సముద్రాల జనార్దన్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయాచోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయా సంఘాల పాలకవర్గ ప్రతినిధులు పెండ్యాల కేశవరెడ్డి, ఉప్పల రామేశం, పోరెడ్డి శ్రీహరిరెడ్డి, ఆరెపల్లి కొమురయ్య, చింతల సత్యనారాయణ, రాపోలు శ్రీధర్‌స్వామి, కొండూరి సత్యనారాయణ, యాస్వాడ చంద్రమౌళి, విశ్రాంత ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, మందల రాంచంద్రారెడ్డి, భూంపల్లి మోహన్‌రెడ్డి, చింతల శ్రీనివాస్, మామిడి కృష్ణ, కొండయ్య, అంకణ రామయ్య, పెండ్యాల సదాశివరావు, ఆర్.బాలబ్రహ్మచారి, ఎం.మురళీధర్‌రావు, సీహెచ్.ప్రభాకర్‌రావు, ఆర్.వెంకటయ్య పాల్గొన్నారు.

కొత్తపల్లి, జూన్ 2: నగరంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మణ్‌రావు, నాయకులు మడిపల్లి కాళీచరణ్, రాగి శ్రీనివాస్, ముప్పిడి కిరణ్‌కుమార్, నాగుల నర్సింహస్వామి, ఎంఏ హమీద్, పెన్నగర్ల సంఘం అధ్యక్షుడు పెండ్యాల కేశవరెడ్డి, లింగయ్య, ఒంటెల రవీందర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, గంగార రమేశ్, తోట రామస్వామి, నర్సింహారెడ్డి, సర్దార్ హర్మీందర్‌సింగ్, సుమంత్ రావు, నేరెళ్ల కిషన్, గూడ ప్రభాకర్‌రెడ్డి, పవన్, పోలు కిషన్, సబిత, సునీత, సరిత, హరిప్రియ, శైలజ, అష్టల్, అజ్జర్ పాల్గొన్నారు.

హౌసింగ్‌బోర్డుకాలనీ, జూన్ 2: జిల్లా కేంద్రంలోని కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్‌లో జిల్లా సహకార అధికారి ఎస్ రామానుజాచార్యులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బ్యాంక్ సీఈవో శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణచౌక్, జూన్ 2: జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బస్టాండ్ ఆవరణలో జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్‌కుమార్, ఆర్ఎం సుచరిత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డిప్యూటీ ఆర్ఎంలు భూపతిరెడ్డి, సత్యనారాయణ, డీఎంలు మల్లయ్య, మల్లేశం పాల్గొన్నారు. నగరంలోని సీపీఐ కార్యాలయం (బద్దం ఎల్లారెడ్డి భవనం)లో పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు కొయ్యడ సృజన్‌కుమార్, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, కటికరెడ్డి బుచ్చన్న, పైడిపల్లి రాజు, సదాశివ, అంజలి, రాయమల్లు పాల్గొన్నారు.

ముకరంపుర, జూన్ 2: ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ వడ్లకొండ గంగాధర్, కరీంనగర్ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ప్రధాన శాస్త్రవేత్త మంజులత మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఏరువాక కేంద్రం, బోధనా సిబ్బంది ఉషారాణి, మధుకర్, శ్రావణి, మదన్ మోహన్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో డీఎంవో పద్మావతి పతాకాన్ని ఎగురవేశారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి పురుషోత్తం, సిబ్బంది ఉన్నారు.

కరీంనగర్ రూరల్, జూన్ 2: కరీంనగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీలు బుర్ర తిరుపతి గౌడ్, వెంగళదాసు శ్రీనివాస్, సాయిల వినయ్‌సాగర్,ర్యాక మోహన్, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు. సీఈవో మేకల రమేశ్, వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు, డైరెక్టర్లు మూల వెంకట రవీందర్‌రెడ్డి, గంట శంకరయ్య, సాయిల మహేందర్, బోనాల తిరుమల్, మల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపల్లి, జూన్ 2 : మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రుద్ర రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కమిషనర్ రమేశ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కోర్టు భవన సముదాయంలో జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న జిల్లా జడ్జి బీ ప్రతిమ

హుజూరాబాద్ /హుజూరాబాద్ రూరల్, జూన్ 2: కేసీ క్యాంపులోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమేశ్, పోలీస్ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాస్‌జీ, ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో ఎంవీఐ వేణు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో సునీత, టౌన్ సీఐ బొల్లం రమేశ్, ఏడీఏ సునీత, పంచాయతీ రాజ్ కార్యాలయంలో డీఈ ప్రకాశ్, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ ఖాజా వషియోద్దీన్, ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్ జెండాను ఎగురవేశారు. హుజూరాబాద్ పట్టణంలోని తెలంగాణ స్తూపం వద్ద మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, వైస్ చైర్మన్ నిర్మల, కౌన్సిలర్లు తెలంగాణ అమరులకు నివాళులర్పించారు. సింగాపూర్ కిట్స్‌లో డైరెక్టర్ శంకర్ జెండాను ఎగురవేశారు.

జమ్మికుంట, జూన్ 2: పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ రవి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాజేశ్వర్‌రావు, కమిషనర్ ఎండీ అయాజ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మమత, ఎంపీడీవో భీమేశ్, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ, వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో కార్యదర్శి జీ రెడ్డినాయక్, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, సంఘాలు, బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు వేర్వేరుగా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఇల్లందకుంట, జూన్ 2: తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రాణి, పోలీస్‌స్టేషన్‌లో రాజేకుమార్, ఎంపీడీవో కార్యాలయంలో పుల్లయ్య, ఏవో కార్యాలయంలో రజిత, పీహెచ్‌సీలో తులసీదాస్, శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈవో కందుల సుధాకర్, ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్ఎంలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జెండాను ఎగురవేశారు.

వీణవంక, జూన్ 2: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మణ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తిరుపతి, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఐకేపీలో ఏపీఎం కొమురయ్య, కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు వేర్వేరుగా జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ లత-శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్, ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, నాయకులు భగవాన్‌రెడ్డి, సాహెబ్ హుస్సేన్, ఐలయ్యాయాదవ్, సంపత్, పెద్ది మల్లారెడ్డి, ఆదిరెడ్డి, రాజమల్లు, సంతోష్, అశోక్, శ్రీనివాస్, మధునయ్య పాల్గొన్నారు.

మానకొండూర్, జూన్ 2: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముద్దసాని సులోచన, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజ్‌కుమార్, అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ అధికారి భూదయ్య, చాణక్య ఉన్నత పాఠశాలలో కర స్పాండెంట్ ఆడెపు రవీందర్, బీఆర్ఎస్ జెండా గద్దె వద్ద పార్టీ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, బీజేపీ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు రాపాక ప్రవీణ్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి, రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో నర్సయ్య, ఎంపీవో రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

తిమ్మాపూర్, జూన్ 2: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కనకయ్య, ఇంజినీరింగ్ కార్యాలయాల్లో ఎస్ఈ శివకుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వనిత, పోలీస్ స్టేషన్‌లో సీఐ స్వామి, ప్రభుత్వ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు, పాఠశాలలో హెచ్ఎంలు, గ్రామపంచాయతీలో ప్రత్యేకాధికారులు జెండాను ఎగురవేశారు.

మానకొండూర్ రూరల్, జూన్ 2: తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సమ్మయ్య, ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్ రాకేశ్, గిర్దావర్ జయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

చిగురుమామిడి, జూన్ 2: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్‌రెడ్డి, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఇప్ప నరేందర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బండి రాజేశ్, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం సంపత్, డార్విన్ స్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ సమ్మిరెడ్డి, సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మిరెడ్డి జెండాను ఎగరవేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ గీకురు రవీందర్, ఎంపీడీవో భాశం మధుసూదన్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అందె స్వామి, సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్‌రెడ్డి, ముద్రకోల రాజయ్య, ఏవో రంజిత్ కుమార్, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఖాజామొయినుద్దీన్, సీఈవో నర్సయ్య తదితరులున్నారు.

శంకరపట్నం, జూన్ 2: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉమ్మెంతల సరోజన, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ అనుపమ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మారెడ్డి, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ శ్యాంప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో బషీరుద్దీన్, సూపరింటెండెంట్ శ్రీధర్, నాయబ్ తహసీల్దార్ రమేశ్‌బాబు, పలు గ్రామాల ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి, జూన్ 2: చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిలుక రవీందర్, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్, రామడుగు సింగిల్ విండోలో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, పోలీస్ స్టేషన్‌లో సురేందర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

గంగాధర, జూన్ 2: ఎంపీపీ మధుకర్, గంగాధర, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్లు దూలం బాలాగౌడ్, వెలిచాల తిర్మల్‌రావు, తహసీల్దార్ వినయ్, ఎంపీడీవో రాము, సీడీపీవో కస్తూరి, ఎస్ఐ కిరణ్‌రెడ్డి, ఏపీఎం పవన్, ఏవో రాజు, పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ పద్మ వారి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

## విద్యాలయాల్లో ఆవిర్భావ వేడుకలు

***అల్ఫోర్స్‌లో ..***

జిల్లా కేంద్రంలోని వావిలాలపల్లిలో గల అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడారు. నేడు తెలంగాణ ఇతర రాష్ట్రాలకు దీటుగా అన్ని రంగాల్లో ముందజంలో ఉండడమే కాకుండా, శరవేగంగా అభివృద్ధి సాధిస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ప్రజలకు ఒక గొప్ప వరమని, ఆర్థిక మూలాలను పటిష్ట పర్చుకోవచ్చనని, అభివృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాళ్లు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

***పారమిత విద్యాసంస్థల్లో..***

పారమిత విద్యాసంస్థల్లో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాద్ రావు జెండాను ఎగురవేశారు. ఉపాధ్యాయులు తెలంగాణ గొప్పతనాన్ని చాటే పాటలు పాడారు. విద్యాసంస్థల డైరెక్టర్లు అనుకర్ రావు, రశ్మిత, ప్రసూన, వినోద్ రావు, ప్రసాద్, రమణ, హన్మంతరావు పాల్గొన్నారు.

***బ్లూబెల్స్ పాఠశాలలో..***

జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీతా మనోహర్ రెడ్డి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ గొప్పతనాన్ని చాటే ప్రదర్శనల ద్వారా ప్రతి విద్యాసంవత్సరంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఎస్సయ్యలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి వీసీ సురేంద్ర మోహన్

కమాన్‌చౌరస్తా, జూన్ 2 : శాతవాహన విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ సురేంద్ర మోహన్ జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు యువ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వరప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రసాద్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో జెండాకు వందనం చేస్తున్న చైర్మన్ నరేందర్ రెడ్డి

## బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ ప్రారంభించాలి

కమాన్‌చౌరస్తా, జూన్ 2 : ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను చేపట్టి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాదవ్ వెంకట్ రావు నాయక్ కోరారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి ఎండలు ఇంకా తగ్గని నేపథ్యంలో బడిబాట కార్యక్రమాన్ని జూన్ 12 తర్వాత ప్రారంభించాలని కోరారు. ఇక్కడ నాయకులు లూనావత్ రాజు, రాజన్న బాబు, రాజేశ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఇన్‌చార్జి డీడీ హమీద్

కలెక్టరేట్, జూన్ 2 : సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డీడీ ఎండీ హమీద్ ఆదివారం కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూలమొక్క అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విధులు సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చాలని సూచించారు. గత నెల వరకు ఆశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న నతానియేల్ మే 31న ఉద్యోగ విరమణ చేశారు. ఆయన స్థానంలో ఆశాఖ కరీంనగర్ డివిజన్‌లో ఏఎస్‌డబ్ల్యూవోగా విధులు నిర్వహిస్తున్న హమీద్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ, ఉన్నతాధికారులు ఆదేశాలు వెలువరించారు.

## భారీ వర్షంతో ఉపశమనం

శంకరపట్నం, జూన్ 2: మండలంలో కురిసిన భారీ వర్షంతో ఎండ వేడిమి నుంచి ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. పగలంతా తీవ్ర ఎండ కాయగా, సాయంత్రం 4:30 గంటల సమయంలో దాదాపు గంట పాటు ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ సందర్భంగా రోడ్లపై వరద ప్రవహించింది.

## రోడ్డు కిందకు దూసుకువెళ్లిన బస్సు

శంకరపట్నం, జూన్ 2: కేశవపట్నం శివారులో ఓ ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డుకు కిందకు దూసుకువెళ్లిన ఘటనలో ప్రయాణికులకు ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం ప్రకారం.. కరీంనగర్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆదివారం సాయంత్రం ప్రయాణికులతో హనుమకొండ నుంచి కరీంనగర్ వెళ్తున్నది. ఈ క్రమంలో బస్సు కేశవపట్నం లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ వద్దకు రాగానే అదుపు తప్పి ఎడమ వైపు రోడ్డు కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో రోడ్డు పక్కనే ఉన్న ఓ చిరు దుకాణం ఎదుట నిలిపి ఉంచిన స్కూటీతో పాటు కూల్ డ్రింక్ బాటిల్స్ ధ్వంసమయ్యాయి. బ్లూకోల్ట్స్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు.

## లోక కల్యాణానికే మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం

కేశవపట్నంలో మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు

శంకరపట్నం, జూన్ 2: లోక కల్యాణం కోసమే మహా న్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి పేర్కొన్నారు. ఆదివారం కేశవపట్నం బ్రహ్మ విద్యాశ్రమ ఆవరణలో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో భాగంగా 2020 డిసెంబర్ నుంచి 2025 అక్టోబర్ వరకు 100 మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించాలని సంకల్పించినట్లు వెల్లడించారు. అందులో భాగంగా కేశవపట్నంలో 85వ రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్, హనుమాన్ ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు తనుకు ఓంకారం, అధ్యక్షుడు తనుకు ప్రభాకర్, పాలడుగుల బాబన్న, తనుకు సోదరులు తిరుపతయ్య, సత్యనారాయణ, కుమారస్వామి, శివాలయ కమిటీ అధ్యక్షుడు పాలడుగుల బాబన్న, బ్రహ్మ విద్యాశ్రమ కమిటీ అధ్యక్షుడు కే రాజయ్య, వ్యాపారులు అల్లెంకి మనోహర్, సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు సంతోష్, వీరేశం పాల్గొన్నారు.

## బ్రైటర్ మైండ్స్ గ్రాడ్యుయేషన్ డే

కమాన్‌చౌరస్తా, జూన్ 2: రాంనగర్ శ్రీరామచంద్రామిషన్ ఆశ్రమంలో బ్రైటర్ మైండ్స్ ప్రత్యేక తరగతులు ముగింపు సందర్భంగా ఆదివారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత సొగాని కొమురయ్య ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ఇక్కడ శ్రీ రామచంద్రామిషన్ కరీంనగర్ జోనల్ కో ఆర్డినేటర్ వెంకట రమణారావు, సెంటర్ ఇన్‌చార్జి సుధాకర్, మాస్టర్ ట్రైనర్ డాక్టర్ వెంకటేశ్ ఉన్నారు.

## నెమలి అప్పగింత

ముకరంపుర, జూన్ 2: కరీంనగర్ శివారులోని బొమ్మకల్ 33/11కేవీ సబ్ స్టేషన్ ఆవరణలో అచేతనంగా పడిపోయిన జాతీయ పక్షిని విద్యుత్ అధికారులు, సిబ్బంది గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి సిబ్బందితో రాగా, విద్యుత్ సిబ్బంది నెమలిని